## 25న పరేడ్ గ్రౌండ్స్‌లో సీఎం బహిరంగ సభ

*ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తలసాని, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు*



సిటీబ్యూరో, నవంబరు 21(నమస్తే తెలంగాణ): ఈ నెల 25వ తేదీన పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం టీఎస్ఐఐసీ ఛైర్మన్ గ్యాదరి బాలమల్లు, బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నగేష్‌తో కలిసి పరేడ్ గ్రౌండ్‌లో సీఎం కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి తలసాని పరిశీలించారు. సభా వేదిక ఏర్పాటు, సభా ప్రాంగణంలోకి వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గ్రేటర్‌లోని 24 నియోజకవర్గాల నుంచి వచ్చే పార్టీ శ్రేణుల వాహనాల పార్కింగ్‌కు 24 ప్రాంతాలను గుర్తించామని, అక్కడ కూడా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు: తలసాని

బేగంపేట్, నవంబర్ 21: తెలంగాణ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రాంగోపాల్‌పేట్ డివిజన్ నల్లగుట్టలోని గైదిన్‌బాగ్‌కు చెందిన రషీద్, షఫీ, అశ్విక్‌ల ఆధ్వర్యంలో 25 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసం వద్ద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందినదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచే కాకుండా విద్యావంతులు రిటైర్ట్ ఉద్యోగులు కూడా బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో రాంగోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలిస్తే.. గోషామహల్‌ను దత్తత తీసుకుంటా..

**రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**



గోషామహల్‌లో మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్‌తో కలిసి ఇంటింటికీ ప్రచారం చేస్తున్న టీఎస్‌టీఎస్, గోషామహల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జ్ పి.జగన్‌మోహన్‌రావు

అబిడ్స్, నవంబర్ 21: గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నంద కిషోర్ వ్యాస్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించడంతో నియోజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని టీఎస్‌టీఎస్ చైర్మన్, గోషామహల్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ పి.జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గోషామహల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆల పురుషోత్తం రావులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం, చైర్మన్ జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఐటీ, టెక్నాలజీ, టూరిజంతో పాటు అన్ని రంగాల్లో దేశంలోనే టాప్‌గా నిలిచిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, ప్రగతిని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నందకిషోర్ వ్యాస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో తొమ్మిదిన్నరేండ్లుగా అభివృద్ధి నిలిచి పోయిందని, ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నందకిషోర్ వ్యాస్‌ను గెలిపిస్తే నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వాడ, వాడలా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆల పురుషోత్తంరావులు మాట్లాడుతూ గోషామహల్ నియోజవకర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండాలు పంచాయతీలైన ఘనత కేసీఆర్‌దే..

- తెలంగాణ అభివృద్ధికి బాటలు వేస్తున్నాం
- పనులు చేస్తున్నాం.. ఓట్లు అడుగుతున్నాం.
- నియోజకవర్గం ఆడబిడ్డగా దీవించండి.
- మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మన్‌సాన్‌పల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 21: తండాలను పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలంలోని డబిల్‌గూడ, మన్‌సాన్‌పల్లి, కొత్త తండా, ఉప్పుగడ్డ తండా, కేబీ తండా, మైలార్‌బాయి తండా, గంగారం తండా, గంగారం, సిరిగిరిపురం, హర్షగూడ, మంఖాల్‌లలో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జడ్పీ చైర్‌పర్సన్ డా|| తీగల అనితా హరినాథ్‌రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో మంత్రికి బతుకమ్మలు, పోతరాజుల విన్యాసాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణలో తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజన ప్రజలకు స్వయం పాలనను అందిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించనున్నట్టు తెలిపారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, గ్రామాలల్లో ఇండ్లులేని పేదలకు పట్టాలివ్వడం కూడా ఖాయమని ఆమె పేర్కొన్నారు. గతంలో కరెంటు ఎపుడు వస్తదో..? ఎపుడు పోతదో? ఎవ్వరికీ తెలియదని, నేడు తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఒక్క తెలంగాణనేనని అన్నారు. కాంగ్రెస్ 3 గంటల కరెంటు చాలని అంటుంది. బీజేపీ వాళ్లు మోటార్లకు మీటర్లను పెట్టాలని అంటున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలకు 3 గంటల కరెంటు వాళ్లు కావాలా, 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ పార్టీ కావాల్నా? అని ఆమె ప్రజలకు సూచించారు. పింఛన్లు పెరగాలంటె బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని అన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు భద్రత, బరోసా ఉంటుందన్నారు. కేంద్రం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తుందని ఆమె మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌ను గెలిపించి తెలంగాణలో మూడోసారి అధికారంలోకి వస్తే రూ.4 వందలకే గ్యాస్ సిలెండర్లను అందజేస్తామన్నారు. కరోనా లాంటి కష్ట కాలంలో కానరాని నేతలు నేడు తెలంగాణలో ఎన్నికలు రాగానే పొద్దున్నే ప్రతి ఇంటి ముందు వాలిపోతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. హైద్రాబద్‌లో ఏం నీళ్లు తాగుతున్నారో మన గ్రామాలలో నేడు అవే నీటిని అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నల్లా తిప్పితే కేసీఆర్ గుర్తుకు రావాలె.. అని అన్నారు. గ్రామాలలో ఎన్నికల ప్రచారానికి వస్తే నాకు పూల వర్షం ఎలా కురిపిస్తున్నారో ప్రజలు నాకు ఓట్ల వర్షం కురిపించి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. మహేశ్వరం నియోజక వర్గంలో ఇష్టం లేకున్నా వచ్చి ఎన్నికలలో నిలబడ్డ నాయకులను నామరూపాలు లేకుండా ఓడించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే అసైన్డ్ భూమి ఉన్న వారికి పట్టా హక్కులను కలిపిస్తామని ఆమె తెలిపారు. తెల్లరేషన్ కార్డు దారులందరికి త్వరలోనే రూ.5 లక్షల బీమాను కలిపిస్తామన్నారు. నియోజక వర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని అన్నారు. నియోజక వర్గానికి వేల కోట్ల రూపాయలను వెచ్చించి ఎంతో అభివృద్ధి చేశానని, ఇంకా ఎంతో చేయాల్సి ఉందని ఆమె తెలిపారు. నియోజక వర్గం ఆడబిడ్డగా నన్ను దీవించి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ, ఇన్‌చార్జి ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య, బీసీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు వట్టెల మల్లేశ్ యాదవ్, నియోజక వర్గం ఉపాధ్యక్షుడు హనుమ గల్ల చంద్రయ్య, కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు లచ్చానాయక్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్, కో – ఉప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, సర్పంచ్‌లు కంది అరుణ రమేశ్, సాలీ వీరా నాయక్, రాజు నాయక్, ఎంపీటీసీలు స్వప్న రవీందర్, విజయ్ కుమార్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు బుసగల్ల జంగయ్య, అంగోతు గోపాల్‌నాయక్, రాఘవేందర్ గౌడ్ మండల రైతు బంధు సమితి నాయకుడు రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రేపు సీఎం కేసీఆర్ సభ

*మహేశ్వరం బహిరంగ సభకు భారీగా ఏర్పాట్లు*

బడంగ్‌పేట, నవంబర్ 21: మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని సుల్తాన్‌పూర్‌లో ఎన్నికల సభకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 23 గురువారం 11 గంటలకు సుల్తాన్ పూర్‌లో జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నట్లు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గ్రౌండ్‌ను పూర్తిగా చదును చేశారు. లైట్లు, సీసీ కెమెరాలను అమర్చారు. సభకు వస్తున్న ప్రజలకు ఎవరికి ఇబ్బంది కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి సభకు భారీగా జనం తరలి వచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. జేసీబీ, ఇటాచ్‌లతో పనులు ముమ్మరంగా చేస్తున్నారు. వీఐపీలకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు.

# పేదల ఆశీర్వాదాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- నియోజకవర్గంలో 18 వేల మందికి సంక్షేమ పథకాలు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్



వెంగళరావునగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్

బంజారాహిల్స్, నవంబర్ 21: తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల కోసం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలతో ప్రయోజనం పొందిన వారి ఆశీర్వాదాలే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మరోసారి పార్టీని గెలిపిస్తాయని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ అన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో వెంగళరావునగర్ డివిజన్ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మంగళవారం మాగంటి గోపీనాథ్ మాట్లాడారు. అర్హులైన వారందరికీ నిష్పక్షపాతంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీతో పాటు గృహలక్ష్మి కింద సాయం అందించామన్నారు. హైదరాబాద్ జిల్లా అందరికంటే ముందుగానే బీసీ బంధు అందించడంతో పాటు అన్ని ప్రభుత్వ పథకాలను ఇంటికే తీసుకువెళ్లి అప్పగించామన్నారు. నియోజకవర్గంలో సుమారు 18 వేల మందికి సంక్షేమ పథకాలు అందాయని, వారంతా ఖచ్చితంగా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చారన్నారు. వెంగళరావు నగర్ డివిజన్‌లో బూత్ కమిటీల సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను నేరుగా ప్రచారం చేయాలని, ఎన్నికలు పూర్తయిన తర్వాత రానున్న సంక్షేమ పథకాలను గురించి వివరించాలని కోరారు. ఎన్నికల వేళ వచ్చి హడావుడి చేసే పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని. పదేళ్లుగా నిరంతరం ప్రజల్లో ఉంటున్న బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఓట్లడిగే అధికారం ఉందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి కట్టెల శ్రీనివాస్ యాదవ్, వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యారావు, డివిజన్ నాయకులు రామకృష్ణ, శ్యామ్‌రావు, వేణు, చిన్న రమేష్, అంజనేయులు, డా. అఫ్తాబ్, నాగేశ్వర్‌రావు చంద్రశేఖర్. కట్టా లక్ష్మి, వెంకటమ్మ, విజయ, సుజాత పాల్గొన్నారు.

## నమ్ముకున్నోళ్లను రేవంత్ నట్టేట ముంచిండు



బీఆర్ఎస్‌లో చేరిన రామంతాపూర్ కాంగ్రెస్ నాయకులు

రామంతాపూర్, నవంబర్ 21: కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారిని రేవంత్‌రెడ్డి నట్టేట ముంచాడంటూ రామంతాపూర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐఎన్‌టీయూసీ యూత్ ప్రసిండెంట్ ముత్యా ప్రశాంత్‌తో పాటు పలువురు నాయకులు పేర్కొన్నారు. 50 మంది కార్యకర్తలు ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వాస్తవాలు తెలుసుకున్న ఎందరో ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. యువకులు బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌లో చేరిన వారు ముత్యాల పాండు, ముత్యాల రమేశ్, ఆనంద్, ముత్యాల ఐలేశ్, రాజు, శేఖర్, సాయి, ఆజార్, శ్రీను, సంతోష్, మల్లేశ్, మహేశ్, శ్రీరాములు, శంకర్, పాండు పాల్గొన్నారు.